సాక్షి అనకాపల్లి

ఆదివారం । 17 । డిసెంబర్ । 2023





క్లుప్తంగా

ఎస్పీకి డీజీపీ కమెండేషన్ డిస్క్ పతకం



తుమ్మపాల: విధి నిర్వహణలో చక్కని పనితీరును ప్రదర్శించి, ఉత్తమ ఫలితాలను సాధించిన పోలీసులకు అందించే డీజీపీ కమెండేషన్ డిస్క్ పతకం ఎస్పీ కె.వి.మురళీకృష్ణను వరించింది. శనివారం మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ మెడల్‌ను ప్రదానం చేశారు. నేరాల కట్టడి, ము ఖ్యమైన కేసుల దర్యాప్తు, నాటుసారా, గంజా యి నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకున్న చర్యలకు గాను ఈ అవార్డును అందించారు. జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వులో పీఎస్‌వోలుగా విధులు నిర్వహించే పి.శ్రీను, టి.కాళిదాసు, ఐటీ కోర్ యూనిట్లో పనిచేసే ఆర్.రాంబాబులు డీజీపీ చేతుల మీదుగా రజత పతకాలను అందుకున్నారు.

నెలగంట మోగింది



స్వామివారి ఉత్సవమూర్తులకు పూజలు

నక్కపల్లి: ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు శనివారం అర్ధ రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. రాత్రి 1.01 గంటలకు ధనుస్సంక్రమణం ప్రవేశంతో గరుడాద్రిపై వెలసిన స్వామివారి మూలవిరాట్ సన్నిధిలో ఘంటానాదం (నెలగంట) మోగించారు. దీంతో ఉత్సవాలు లాంఛనంగా ప్రారంభమయినట్లని ఆలయ ప్రధానార్చకులు గొట్టు ముక్కల వరప్రసాదాచార్యులు తెలిపారు. ఆలయంలో నెలరోజులపాటు ధనుర్మాసం పూజలు జరుగుతాయని చెప్పారు.

దివ్యాంగుల హితం అభిమతం

- ఏడీఐపీ స్కీం కింద రూ.1.62 కోట్లతో ఉపకరణాలు అందజేత
- జిల్లాలో 1343 మందికి 2016 పరికరాలు పంపిణీ
- దివ్యాంగులకు అందించిన కేంద్ర మంత్రి, వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి, ఎంపీ సత్యవతి
- వీటిలో ఎంపీ లాడ్స్ 32 లక్షలతో 193 మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు



దివ్యాంగులకు మోటార్ ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన కేంద్ర మంత్రి నారాయణస్వామి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, మేయర్ హరివెంకటకుమారి తదితరులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

సాక్షి, అనకాపల్లి: దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. వారిలో ఆత్మస్థైర్యం నింపి సకలాంగులకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నాయి. దివ్యాంగుల సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏడీఐపీ స్కీం కింద ఉచితంగా ఉపకరణాలు అందజేస్తున్నాయి. దీనిలో భాగంగా పెద్ద ఎత్తున శనివారం అనకాపల్లిలో దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలోనే ఏ జిల్లాలో లేని విధంగా కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాలకు చెందిన 1,343 మంది దివ్యాంగులకు రూ.1.62కోట్ల విలువైన 2016 పరికరాలు పంపిణీ చేశారు. వీటిలో ఎంపీ నిధులు రూ.32లక్షలతో 193 మందికి మోటార్ ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. అనకాపల్లి ఎన్టీఆర్ క్రీడా మైదానంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత(దివ్యాంగస్) మంత్రి నారాయణస్వామి ఈ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేంద్ర మంత్రి నారాయణ స్వామి, వైఎస్సార్‌సీపీ రీజనల్‌కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీసీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందు చూపుతో సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టినందువల్లే వారి సహకారంతో ఇంతటి బృహత్ కార్యక్రమం సాధ్యమైందన్నారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఎంపీ సత్యవతి దివ్యాంగులకు ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయిలో దివ్యాంగులకు అర్హతతో సంబంధం లేకుండా జాబ్ మేళాను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పారిశ్రామిక జిల్లాగా అభివృద్ధి చెందుతున్న అనకాపల్లి జిల్లాను సీఎస్సార్ నిధులతో మరింత అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భంగా కేంద్రమంత్రి నారాయణ స్వామికి తెలియజేశారు. కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తున ఉపకరణాలు అందించడం ఎంపీ డాక్టర్ సత్యవతి చొరవతోనే సాధ్యమైందన్నారు. ఎంపీ నిధుల నుంచి రూ. 32 లక్షలతో 192 మందికి బ్యాటరీతో నడిచే మోటర్ ట్రై సైకిళ్లు, 130 ట్రై సైకిళ్లు, 265 చక్రాల కుర్చీలు, 28 సీపీ చైర్లు, 55 వాకింగ్ స్టిక్స్, 608 వినికిడి మిషన్లు అందించామన్నారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడుతూ ఇంతటి బృహత్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, అధికారులు జిల్లా యంత్రాంగం సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. వచ్చే నెలలో దివ్యాంగులను గుర్తించేందుకు మరో శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. పారిశ్రామికవేత్తలు కూడా దీనికి సహకారం అందించాలని కోరారు.

నృత్యాలతో అలరించిన దివ్యాంగ బాలికలు

బధిరులైన బాలికలు పాటకు అనుగుణంగా చేసిన నృత్యం అందరినీ అలరించింది. తమ నృత్యాలతో కృషి ఉంటే ఏదైనా సాధించివచ్చు నిరూపించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఎమ్మెల్యేలు పెట్ల ఉమా శంకర్ గణేష్, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఏపీడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణరాజ్, దివ్యాంగ శాఖ ఏడీ జగదీష్, డీఆర్‌డీఏ పీడీ శచిదేవి, కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్నలక్ష్మి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు ఈర్లె అనురాధ, పలకారవి, మందపాటి జానకీరామరాజు, కాండ్రేగుల విష్ణుమూర్తి, జాజుల రమేష్, బొడ్డేడ లక్ష్మీనరసింహరావు, గొర్లి సూరిబాబు, మళ్ల బుల్లిబాబు, బీజేపీ నాయకులు ఈర్లె శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

హోటల్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నా...



మాడుగుల నియోజకవర్గం దేవారాపల్లి మండలంలోని చౌడువాడ గ్రామం మాది. గాజువాకలోని ఓ హోటల్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాను. పరవాడలో అద్దె ఇంటిలో నివసిస్తున్నాను. అక్కడ నుంచి రోజూ గాజువాకకు వెళుతూ ఉంటాను. ఇప్పుడు నాకు ఉచితంగా బ్యాటరీ మోటార్ ట్రై సైకిల్ ఇచ్చారు. ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఎంపీ సత్యవతి, కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. – పెంటారావు, చౌడువాడ గ్రామం

టైలరింగ్ చేస్తూ జీవిస్తున్నా



నాది రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామం. నేను టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాను. నాకు మూడు చక్రాల రిక్షా ఇచ్చారు. చాలా ఆనందంగా ఉంది. దూర ప్రాంతాలకు ఈ రిక్షా ద్వారా త్వరతిగతిన వెళ్లి, నేను కుట్టిన దుస్తులు విక్రయించేందుకు అవకాశం ఏర్పడింది. దీంతో నాకు ఆదాయం పెరగడంతో పాటు, సమయం కలిసివస్తోంది. – కొండలరావు, కొత్తపట్నం గ్రామం.

సైకిల్ మెకానిక్ షాపు పెట్టుకుని జీవిస్తున్నా..



నాది ఎస్.రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామం. మా గ్రామంలో సైకిల్ మెకానిక్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాను. మెకానిక్ సామాన్లు తీసుకురావడానికి ఎక్కువ సమయం పట్టడంతో పాటు అదనంగా ఖర్చు అయ్యేది. ప్రభుత్వం ఉచితంగా మోటార్ ట్రైసైకిల్ అందించింది. ఇప్పుడు వివిధ ప్రాంతాలకు వెళ్లి సైకిల్ మరమ్మతులకు కావాల్సిన సామగ్రిని ట్రైసైకిల్‌పై తెచ్చుకునే వీలు ఏర్పడింది. ఇక మరోవ్యక్తిపై ఆధారపడాల్సిన పనిలేదు. -కార్ని సింహాచలం, గుర్రాజుపేట

గ్రామీణ ప్రాంతాల్లో త్వరలో 4జీ సేవలు

బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాలకపాల్ విలియం



మాట్లాడుతున్న పీజీఎం పాలకపాల్ విలియం

అనకాపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని ఆ సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాలకపాల్ విలియం తెలిపారు. స్థానిక న్యూకాలనీ రోటరీ కల్యాణమండపంలో శనివారం నిర్వహించిన వినియోగదారుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడు తూ ఇంటర్నెట్ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరింప చేస్తామని చెప్పారు. అందుకనుగుణంగా బీఎస్ఎన్ఎల్ బృహత్తర ప్రాజెక్టును చేపట్టినట్టు తెలి పారు. అంతరాయం లేని ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నట్టు చెప్పారు. పీజీఎం-ఆపరేషన్స్ ఆడమ్స్ మాట్లాడుతూ ప్రైవేటు నెట్‌వర్క్‌తో బీఎస్ఎన్ఎల్ పోటీ పడుతోందని చెప్పారు. అంతకుముందు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పలు అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. డీజీఎం జగదీశ్వరరావు, ఏజీఎంలు బేగం, స్వరూపరాణి, డీఈ ఎల్.ఎన్.రాంబాబు, సీఏవో శ్రీ నివాసరావు, అనకాపల్లి డీఈ శ్రీనివాసరావు, టెలి కాం సలహా మండల సభ్యులు పి.ప్రకాశరావు, జి. నాగేశ్వర రావు, జేఈ దుర్గాప్రసాద్, ఎస్‌డీఈలు ఇ.సునీల్, ఇ.డిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వరాహ నదిలో మృతదేహం లభ్యం

ఎస్.రాయవరం: వరాహ నదిలో మృతదేహం లభ్యమైందని స్థానిక పోలీసులు శనివారం తెలిపారు. ఎస్.రాయవరానికి చెందిన దండా శ్రీనివాస్ శుక్రవారం బహిర్భూమికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. రాత్రి వరకు ఇంటికి చేరకపోవడంతో భార్య రామలక్ష్మి స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తుండగా, నదిలో శ్రీనివాస్ మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

చేదు గుర్తులు

నక్కపల్లి మండల కేంద్రానికి 20 కి.మీ. దూరంలో ఉన్న శివారు గ్రామం.. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 100 కి.మీ. ప్రయాణించాలి.. ఏదైనా సమస్య వస్తే ఆపసోపాలు పడుతూ అంత దూరం వెళ్లాలి.. పరిష్కారం కాకుంటే ఉసూరుమనాలి.ఎవరో ఒకరి అండ ఉంటేనే గానీ చిన్న సర్టిఫికేట్ కూడా సాధించలేని దుస్థితి. నాణ్యమైన విద్య, వైద్యం కావాలంటే వేలు, లక్షలు ఖర్చు పెట్టాల్సిందే. ఇదీ దేవవరం గ్రామం ఒకనాటి దుస్థితి.

రోజులు మారాయి

కూతవేటు దూరంలో సచివాలయం. రేషన్ కార్డు నుంచి రిజిస్ట్రేషన్ వరకు అన్నీ అక్కడే. వలంటీరే ప్రజల దగ్గరకు వచ్చి సాధకబాధకాలు చూస్తారు. ఇంటి వద్దకే రేషన్, పింఛన్. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, ధర్మాస్పత్రులు.. రోడ్లు, డ్రెయినేజీల వంటి మౌలిక సదుపాయాలు.. ఇంటింటికీ మంచి నీటి కుళాయిలు.. రోజులు మారాయి.. పల్లెలు ప్రగతి బాట పట్టాయి. అనేక వరాలతో దేవవరం రూపురేఖలే మారాయి.



దేవవరం శివారు చినరామభద్రపురంలో నిర్మించిన సీసీ రోడ్డు



కార్పొరేట్ స్కూల్‌ను తలపిస్తున్న క్లాస్ రూమ్

పల్లెలో ప్రగతి పల్లవి


'చేయూత'తో మా కుటుంబ స్థాయి పెరిగింది..



మాది నాయీ బ్రాహ్మణ కుటుంబం. ఇంతకాలం నా భర్త కటింగ్ సెలూన్‌పైనే ఆధారపడి బతికేవాళ్లం. నాకు వైఎస్సార్ చేయూత ద్వారా రూ.18,750ల ఆర్థిక సాయం అందివ్వడంతో చిన్నపాటి కిరాణా వ్యాపారం ప్రారంభించాను. ప్రతి నెలా సుమారు రూ.15 వేల ఆదాయం వస్తోంది. కొంత మొత్తాన్ని పొదుపు చేసి నా భర్త సెలూన్ షాపును ఆధునీకరించాను. దీంతో సెలూన్‌కు క్షవరం చేయించుకునేందుకు వచ్చే వారి సంఖ్య పెరిగింది. ఆదాయం మెరుగుపడింది. చీటీలు వేసి సొమ్ము పొదుపు చేసుకుంటున్నాను. చిన్నపాటి స్థలం కొనుక్కున్నాను. అవసరాలకు తగ్గట్టుగా ఆదాయం సమకూరుతోంది. నా కుమారుడికి జగనన్న విద్యాదీవెన వస్తోంది. ఉన్నత చదువులు చదివిస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చేక అమలు చేస్తున్న వ్యక్తిగత సంక్షేమ పథకాల వల్ల మాలాంటి పేదల జీవితాలు మెరుగుపడ్డాయి. సంపాదన కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. స్వయం ఉపాధి ద్వారా ఆదాయం సంపాదిస్తున్నాం.

-వీరేశ్వరపులోవ, డ్వాక్రా మహిళ

ఇంటిల్లిపాదికీ మేలు



జగనన్న కాలనీలో నాకు ఇంటి స్థలం మంజూరయింది. అలాగే ఇల్లు మంజూరు చేశారు. నా భార్యకు దివ్యాంగుల పింఛను రూ.3 వేలు వస్తోంది. మా పిల్లలకు అమ్మ ఒడి రూ.15 వేలు వస్తోంది. నాకు ఆటోడ్రైవర్‌గా వాహనమిత్ర సాయం రూ.10 వేలు అందుతోంది. ఆ సొమ్ముతో నేను ఆటోలకు వచ్చే రిపేర్లు చేయిస్తూ రికార్డులు అప్‌డేట్ చేయించుకుంటూ జీవనోపాధి పొందుతున్నాను. పిల్లలను చదివించుకుంటున్నాను. ఆటో పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి లేదు. ప్రభుత్వం వల్ల నేను నాలుగు పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నాను.

-యలమంచిలి మౌళీవరప్రసాద్, దేవవరం



దేవవరంలో నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే



- ప్రతి వీధిలో అభివృద్ధి జాడలు
- ఇంటింటా సంక్షేమ ఫలాలు
- మౌలిక వసతులతో మారిన దేవవరం రూపురేఖలు
- అన్ని వర్గాల ప్రజల ముఖాల్లో ఆనంద తాండవం

నక్కపల్లి: మండలానికి చివరి గ్రామం దేవవరం. సుమారు 4500 పైచిలుకు జనాభా. 3200 ఓటర్లను కలిగిన ఊరు. దీనికి ఒడ్డిమెట్ట, చినరామభద్రపురం అనే శివారు గ్రామాలున్నాయి. తరతరాలుగా తలరాతలు మారని పల్లెల్లో ఇదీ ఒకటి. మన బతుకులు ఇంతే.. అని జనం నిట్టూరుస్తూ కాలం గడిపేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్కసారిగా గ్రామం రూపురేఖలు మారాయి. మౌలిక సదుపాయాలతో కొత్త కళ వచ్చింది. ప్రజల ముఖాల్లో ధైర్యం, భరోసా కనిపిస్తున్నాయి. కష్టాలు తీర్చమని ఎవరి కాళ్లూ పట్టుకోనక్కరలేదు. ఎవరి చేయీ తడపనక్కరలేదు. అవినీతికి తావులేని సంక్షేమాభివృద్ధి.. మహాత్మ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం.. అందరూ మాటలకే పరిమితం చేస్తే సీఎం **వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ కలను** నిజం చేశారు.

ప్రజల వద్దకే పాలన

విద్యార్థులు, రైతులు, వివిధ వర్గాల వారికి సచివాలయంలోనే అన్ని పనులు జరుగుతున్నాయి. కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, అడంగల్ కాపీలు, వన్ బీ కాపీలు, వివాహ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు, పింఛన్లు, రుణాల కోసం దరఖాస్తులన్నీ స్థానికంగా ఏర్పాటు చేసిన సచివాలయంలోనే అందుతున్నాయి.

అన్నదాతకు భరోసా

రైతులు పక్కన 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గొడిచర్ల పీఏసీఎస్‌కు వెళ్లి ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు రైతు భరోసా కేంద్రంలోనే ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నారు. సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ గ్రామంలోనే పశువులకు వైద్యం అందిస్తున్నారు.

అక్కచెల్లెమ్మలకు అభ్యున్నతి

వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాలు మహిళల ఆర్థిక స్థితిని గణనీయంగా పెంచాయి. చిరువ్యాపారాలతో లబ్ధి పొందుతున్నారు. డ్వాక్రా మహిళలు ఒక శక్తిగా ఎదిగారు. కుటుంబానికి అండగా ఉంటున్నారు. వారి సంపాదనతో ప్రతి ఇంట్లో జీవన ప్రమాణాలు పెరిగాయి.

మెరుగుపడిన జీవన ప్రమాణాలు



జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ప్రజల వద్దకే అన్ని సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. వ్యక్తిగతంగా లబ్ధి చేకూర్చడంతో పలువురు చిరు వ్యాపారులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రజలకు అవసరమైన తాగునీటి సదుపాయం, రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. ఈ గ్రామానికి ప్రజాప్రతినిధిగా పనిచేస్తున్నందుకు గర్వంగా ఉంది. గ్రామ రూపురేఖలు మారాయి. ప్రజల జీవన విధానం కూడా మెరుగుపడింది. –గొర్ల రాఘవకుమారి, సర్పంచ్

గ్రామాభ్యున్నతి కోసం...



- సచివాలయాల నిర్మాణానికి రూ.40 లక్షలు
- గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా రూ.16 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు
- రూ.16 లక్షల ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్లు
- రైతు భరోసా కేంద్రం రూ.22 లక్షలు
- రూ.15 లక్షలతో జీడి, మామిడి రైతుల కోసం షెడ్లు
- నాడునేడులో పాఠశాలల నిర్మాణానికి రూ.2 కోట్లు
- జలజీవన్ మిషన్ కింద తాగునీటి సదుపాయానికి రూ.1.40 కోట్లు



- అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేశారు. సచివాలయ వర్క్ ఇన్‌స్పెక్టర్ నిర్మాణ దశలను బట్టి వెంటనే బిల్లులు చెల్లిస్తున్నారు.
- గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. జల్‌జీవన్ మిషన్ కింద నిధులు మంజూరు చేసి ఇంటింటికీ కుళాయి సదుపాయం కల్పించారు. ప్రతి వీధిలో కుళాయి పాయింట్లు ఏర్పాటు చేశారు. డ్రెయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించారు.
- నాడు నేడు పథకంలో పాఠశాలలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థుల కోసం బెంచీలు ఏర్పాటు చేశారు.
- వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఫ్యామిలీ ఫిజీషియన్, ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలు గ్రామీణుల పాలిట వరంలా సేవలందిస్తున్నాయి.

వివిధ చేతివృత్తులవారు, ఆటోడ్రైవర్లు, చిల్లర వ్యాపారస్తులు ప్రభుత్వం అందిస్తున్న వాహనమిత్ర, జగనన్న చేదోడు పథకాలతో ఆర్థికంగా నిలదొక్కుకున్నారు.

దేవవరానికి ఎన్ని వరాలో..

వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో సుమారు రూ.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులు, వ్యక్తిగత లబ్ధి చేకూరింది.

పథకం	లబ్ధిదారులు	అందిన సాయం
అమ్మ ఒడి	540	రూ.2.58 కోట్లు
జగనన్న విద్యాదీవెన	313	రూ.72 లక్షలు
జగనన్న వసతి దీవెన	216	రూ.35.50 లక్షలు
రైతుభరోసా	686	రూ.3.06 కోట్లు
ఉచిత పంటల బీమా	31	రూ.43 వేలు
ఇన్‌పుట్ సబ్సిడీ	132	రూ.4.94 లక్షలు
కొత్త పింఛన్లు	250	రూ.2.30 కోట్లు
వైఎస్సార్ చేయూత	339	రూ.1.58 కోట్లు
వైఎస్సార్ ఆసరా	764	రూ.2.02 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ	1077	రూ15.67 లక్షలు
కాపు నేస్తం	67	రూ.29.40 లక్షలు
ఈబీసీ నేస్తం	6	రూ.1.65 లక్షలు
ఆరోగ్యశ్రీ	215	రూ.68.91 లక్షలు
ఆరోగ్య ఆసరా	144	రూ.10.06 లక్షలు
గృహనిర్మాణ లబ్ధిదారుల చెల్లింపులు	126	రూ.1.01 కోట్లు
వైఎస్సార్ బీమా	10	రూ.20 లక్షలు
వాహనమిత్ర	25	రూ.7.70 లక్షలు



నాడు నేడు రెండో దశలో నిర్మిస్తున్న పాఠశాల భవనాలు

మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు	మంజూరు చేసిన పక్కాగృహాలు
130	243

క్లుప్తంగా

సత్యదేవుని హుండీ ఆదాయం లెక్కింపు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

అనకాపల్లి: స్థానిక సుంకరమెట్ట జంక్షన్‌లో సత్యనారాయణ, సూర్యనారాయణస్వామి దేవాలయంలో 120 రోజుల హుండీ ఆదాయం రూ.94,400 వచ్చినట్టు ఆలయ చైర్మన్ కర్రి మహాలక్ష్మినాయుడు శనివారం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, ధర్మకర్తలు చంద్రకళ, పెంటకోట అప్పలనాయుడు, తగరంపూడి నర్సింగరావు, మారిశెట్టి శ్రీనివాసరావు, తాడి నాగలక్ష్మి, విజ్జపుముకుంద, ఎం.విద్యాసాగర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

కశింకోట: ఎస్సీ, ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు రేబాక మధుబాబు కోరారు. ఈ మేరకు శనివారం తాళ్లపాలెం వచ్చిన కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత శాఖ సహాయ మంత్రి ఎ.నారాయణస్వామిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పోలీసు స్టేషన్ బెయిల్ రద్దు చేయాలన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 1,449 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	4,550	4,790
మొదటి రకం	4,160	4,550
రెండో రకం	3,940	4,420
మూడో రకం	3,700	4,000

అనకాపల్లి సినిమాలు

జోరుగా హుషారుగా: రాజా

ఎక్స్‌ట్రా	: సత్యనారాయణస్క్రీన్-1
-------	: సత్యనారాయణస్క్రీన్-2
యానిమల్	: షిర్డిసాయి
హాయ్ నాన్న	: పర్తిసాయి
మంగళవారం	: వెంకటేశ్వర
తికమక తాండ	: శ్రీసత్య
పిండం	: రామచంద్ర

కొత్త అమావాస్య జాతర నాటికి మండపాల నిర్మాణం పూర్తి

- నూకాంబిక ఆలయ చైర్మన్ మురళీకృష్ణ



మార్కింగ్ పనులకు భూమి పూజ చేస్తున్న కొణతాల మురళీకృష్ణ, ప్రసాద్, దాడి జయవీర్‌లు

అనకాపల్లి: వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న కొత్త అమావాస్య జాతర నాటికి నూకాంబిక అమ్మవారి ఆలయంలో అనువెట్టి, మండపం, రాతి గాలిగోపురాలతో కూడిన ప్రాకారమండపాల నిర్మాణాలు పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తెస్తామని ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ చెప్పారు. ఆలయ ఆవరణలో శనివారం ఆయా నిర్మాణాల మార్కింగ్‌ను ఈవో బండారు ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకుడు దాడి జయవీర్, ధర్మకర్తలు బుద్ద నర్సింగరాజు, మల్లవరపు ఈశ్వరరావు, యనమండ్ర శ్రీనివాసులతో పాటు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఈనెల 27న రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతులమీదుగా ఈ నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నట్టు చెప్పారు. అంతకుముందు బుద్ద గంగు నాయుడు మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గౌరీపరమేశ్వరులను కొణతాల మురళీకృష్ణ, బండారు ప్రసాద్, దాడి జయవీర్ దర్శించుకుని పండ్లు, పసుపుకుంకుమలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు వేగి త్రినాథ్, ఎక్స్ అఫీషియో సభ్యులు, అర్చకులు కొణతాల బోసు, సుంకరమెట్ట సత్యనారాయణస్వామి ఆలయం ధర్మకర్త విజ్జపువాసు పాల్గొన్నారు.

ధనుర్మాస ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లి: ప్రశాంత వాతావరణంలో దేవాలయాల్లో ఉత్సవాలను నిర్వహిస్తూ, భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. దేవునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల కరపత్రాలను మిందిలోని తన కార్యాలయంలో శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలను ఈ నెల 17 నుంచి జనవరి 14వ తేదీ వరకూ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆలయంలో నెలరోజుల పాటు పలు ఆధ్యాత్మిక, సేవా, సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈనెల 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాత్రి 2.30 గంటలకు సుప్రభాతం, అనంతరం వైకుంఠద్వార దర్శనం భక్తులకు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సకలా రాజ్యలక్ష్మి గోవింద్ దంపతులు, ధర్మకర్తలు సుంకరి వెంకటేశ్వరరావు, సూరిశెట్టి చిన సన్యాసిరావు, ఉమ్మిన పైడిరాజు, శ్రీధరాల కోమలి, రాజాన లక్ష్మీ, బెల్లాన అనురాధ, ఆలయ అర్చకులు పులకండం గిరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల అనుపు ఉత్సవం



పురవీధులగుండా అమ్మవారి ఊరేగింపు



జోకర్ల వేషధారణ



కాళీమాత నేలవేషాలు

అనకాపల్లి: పట్టణంలో గవరపాలెం వినాయక గౌరీ సేవాసమితి ఆధ్వర్యంలో పీలావారి గౌరీపరమేశ్వరుల అనుపుమహోత్సవం శనివారం నేత్రపర్వంగా జరిగింది. ప్రత్యేకంగా తయారు చేయించిన వాహనంపై గౌరీపరమేశ్వరుల విగ్రహాన్ని ఊరేగించారు. ఈ ఊరేగింపులో పలు నేలవేషాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు, అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ద బల్లమ్మనాయుడు, కోశాధికారి భీమరశెట్టి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మారిశెట్టి జగన్నాథరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కశింకోట: మండలంలోని కొత్తపల్లిలో గౌరీపరమేశ్వరుల (గౌరమ్మ) ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గుర్రపు పరుగు పందాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం సారె, గౌరమ్మ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. సర్పంచ్ శ్యాంసన్, వైఎస్సార్ సీపీ నాయకుడు అద్దెపల్లి శ్రీనుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు



నేత్రపరీక్షలు చేస్తున్న ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సిబ్బంది

అనకాపల్లి: ఆకుకూరలు ఎక్కువగా భుజించడం వల్ల కంటిచూపు మెరుగుపడుతుందని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. మండలంలో రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోను ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిని ఒత్తిడికి గురిచేయడంతో వివిధ రకాలైన సమస్యలు వస్తాయన్నారు. సొసైటీ జిల్లా చైర్మన్ జి.రామ్మూర్తి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడడంతో కంటి సమస్యలు పెరుగుతున్నాయని, కనీస జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఐ.వి.ఎస్.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 200 మందికి నేత్ర పరీక్షలు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్.హిమజ, ఎల్‌వీటి ఆస్పత్రి ప్రతినిధి కాత్యాయని, ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 13 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-3 యూనిట్లు, బి పాజిటివ్-3 యూనిట్లు, బి నెగిటివ్-1 యూనిట్, ఒ పాజిటివ్-5 యూనిట్లు, ఏబీ పాజిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషన్ యు.లోకేష్(ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 363 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 328 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

కశింకోట: స్థానిక ఓ ప్రైవేట్ స్కూలులో శనివారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండల స్థాయి భగవద్గీత 10వ అధ్యాయం శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఎల్‌కేజీ నుంచి 3వ తరగతి లోపు విభాగంలో సీహెచ్ హిందు, ఎ.అనిక(తాళ్లపాలెం), ఆర్. కేశిక్(కశింకోట), 4 నుంచి 7వ తరగతి లోపు విభాగంలో జి.మషమ్య, ఎం.శివర్ధన్(తాళ్లపాలెం) ఎం.దీక్షిత(కశింకోట), 8 నుంచి 10వ తరగతిలోపు విభాగంలో కశింకోటకు చెందిన వై.నందిని, వై.కావ్య, ఎస్.చందన వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వీరు ఆదివారం అనకాపల్లిలో జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పరిషత్ మండల కార్యదర్శి వై.ఎ. రాజు తెలిపారు.

నేడు రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

అనకాపల్లి: రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు గవరపాలెం వీవీ రమణ రైతు భారతిలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నట్టు రాష్ట్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అమరపల్లి కృష్ణాజీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో 26 జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారని, బాడీ బిల్డర్స్ చాంపియన్ టైటిల్ విన్నర్‌కు రూ.25వేలు, రన్నర్‌కు రూ.10వేల నగదుతో పాటు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేస్తున్నట్టు తెలిపారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు.

మారేడుపూడిలో సమస్యల పరిష్కారానికి కృషి



గౌరీపరమేశ్వరులను దర్శించుకుంటున్న రత్నాకర్

అనకాపల్లి: మండలంలోని మారేడుపూడి గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, సచివాలయం, ఆరోగ్యకేంద్రాలను ఆయన పరిశీలించి, అక్కడి సిబ్బంది సమస్యలపై ఆరా తీశారు. అంతకుముందు కొత్తూరులో గౌరీపరమేశ్వరులను దర్శించుకుని, అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు జెర్రిపోతుల ధర్మారావు, గుండ్రాళ్ల కన్నారావు, ఈగల వరహాలు, సర్పంచ్ సాలాపు సన్యాసిరావు, ఈగల నాయుడు, బొడ్డపాటి చినరాజారావు, మేడిశెట్టి సత్తిబాబు, మద్దాల వెంకటరావు, మద్దాల శ్రీను, విల్లూరి రాజశేఖర్, మొల్లి రమణ, మేడిశెట్టి నూకరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి ఘన నివాళి



సాబ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నేతలు

అనకాపల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని యూటీఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయి అన్నారు. యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం సాబ్జీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలు యూటీఎఫ్ నేతలు పాల్గొన్నారు.